కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 13, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీల

# బడ్జెట్ రూపకల్పన

**- జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**కెరటం న్యూస్, ఖమ్మం-జనవరి 12:**

ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని 4 మున్సిపాలిటీల బడ్జెట్ రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీలకు సంబంధించి బడ్జెట్ రూపకల్పనపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిగతా 2లో..



### రైతులకు చేయూతనందించి ఆర్థికాభివృద్ధికి

# తోడ్పాటునందించాలి

- **జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు**

**కెరటం న్యూస్, ఖమ్మం-జనవరి 12:**

రైతలకు ఆర్థిక చేయూతనందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు అధ్యక్షతన సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం లో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఎజెండా అంశాలుగా సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల వల్ల ఆశించిన మేర పంట దిగుమతులు రానందున, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ యాసంగి కాలానికి 2023-24 కు సంబంధించి 1,66,319, ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు వేసేందుకు ప్రణాళికను సిద్దం చేయడం జరిగిందని, తదనుగుణంగా ఇప్పటి వరకు 10,698-వరి, 24,506-మొక్కజొన్న, 1055-పెసర మొత్తంగా 37 వేల 149 ఎకరాలలో పంటసాగు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైన 39, వేల 411 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 2023 సంవత్సరానికి గాను జిల్లాలో 20,370 క్వింటాళ్ళ వివిధ రకాల పచ్చిరొట్ట విత్తనాలు, (19078-జీలుగు, 339-పిల్లిపెసర, 952-జనుము) 65 శాతం రాయితీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతుబంధు పథకం కింద యాసంగి- 2023 నందు 1,30,533 మంది రైతులకు రూ.41. 72 కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. రైతుభీమా పథకం క్రింద 2023-24 పాలసీ సంవ త్సరానికి గాను 287 క్లైములకు గాను రూ.14.35 కోట్ల రూపాయలను



నామినీలకు అందించడం జరిగింద న్నారు. పంట రుణమాఫీ క్రింద ఇప్పటి వరకు 1,11, 692 మంది రైతులకు 510.63 కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. వానాకాలం-2023కు సంబంధించి 231 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 67,113 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిగతా 2లో..

### సత్తుపల్లికి తొలిసారి

# పాసింజర్ రైలు

- **ఆనందంలో ప్రజలు**

**సత్తుపల్లి, కెరటం న్యూస్**

కొత్తగూడెం నుంచి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి తొలిసారి పాసింజర్ రైలు రావడంతో ఆ ప్రాంతవాసుల్లో ఆనందం వెల్లువిరిసింది. ఎప్పుడూ.. బొగ్గు రవాణా చేసే గూడ్స్ ట్రైన్లు రావడమే చూసిన సత్తుపల్లి ప్రజలు.. ఫస్ట్ టైమ్ పాసింజర్ రైలు రాకతో రైల్వే స్టేషన్‌కు పరుగులు తీశారు. అయితే.. ప్రయాణికుల కోసం వచ్చిన ట్రైన్ కాదని తెలుసుకుని నిరాశకు గురయ్యారు. వాస్తవానికి.. ఈ పాసింజర్ రైలులో మిగతా 2లో..



### కూలిన గ్రంథాలయ

# పాత బ్లాకు

**ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమీషనర్**

**ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రకటన** 2



## రైతులకు చేయూతనందించి ఆర్థికాభివృద్ధికి

# తోడ్పాటునందించాలి

(మొదటిపేజీ తరువాయి..)

సేకరించడం జరిగిందన్నారు. జిల్లాలో టటతువేది కల ద్వారా పంట సస్యరక్షణ, ముందస్తు వరిసాగు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం వలన కలిగే లాభాలు, ఇతర అంశాలపై వారానికి రెండుసార్లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి జిల్లాలో గౌతమి జిల్లా సమాఖ్య,20 మండల సమాఖ్యలు,1,018 గ్రామ సమాఖ్యలు, 25,049 స్వయం సహాయక సంఘాలు, 2,61,361 స్వయం సహాయక సంఘ సభ్యులు ఉన్నారు. బ్యాంకు లింకేజి క్రింద 16,642 గ్రూపులకు గాను రూ.931.68 కోట్ల లక్ష్యానికి గాను రూ.723.01 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ నూతన దుకాణాల సముదాయం క్రింద రూ.71.13 కోట్లతో 7491 నూతన దుకాణాల సముదాయాలు ఏర్పాటు చేయడమైనది. 2023-24 సంవత్సరమునకు గాను 11 మండలాల్లో 51 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల ద్వారా 3348 మంది రైతుల నుండి 2,35,958 క్వింటాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 1,91,103 వివిధ రకాల పింఛన్ల క్రింద 4435.82లక్షల రూపాయలు ఆసరా పింఛన్లు చెల్లించడం జరిగిందన్నారు. సమావేశంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాసు నాయక్ మాట్లాడుతూ, అధికారులు రైతుల అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆసరా పింఛన్లకు సంబంధించి భర్త పింఛను పొందుతూ మరణిస్తే, అతని భార్యకు పింఛను అందించడంలో త్వరితగతిన అందేలాచర్యలు తీసుకోవాలన్నారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టారాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మళ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా?బి.మాలతి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, మైన్స్ శాఖ ఎడి.సంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటిసీలు, ఎం.పి.పిలు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లికి తొలిసారి

# పాసింజర్ రైలు

(మొదటిపేజీ తరువాయి..)

సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్.. రైల్వే అధికార యంత్రాంగంతో సత్తుపల్లి చేరుకుని సింగరేణి రైల్వే ట్రాక్‌ను పరిశీలించారు. ఇటీవల గూడ్స్ రైల్వే ట్రాక్ ఏర్పాటు చేయడంతో కొద్దినెలలుగా సత్తుపల్లి నుంచి కొత్తగూడెంకు గూడ్స్ ట్రైన్స్ రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. ప్రత్యేక పాసింజర్ రైలులో రైల్వేశాఖ ఉన్నతాధికారులు సత్తుపల్లికి చేరుకుని.. రైల్వే ట్రాక్ సామర్థ్యాన్ని, సింగరేణి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను స్వయంగా పరిశీలించారు. ఏదేమైనా.. సత్తుపల్లికి పాసింజన్ రైలు రావడంపై ఆ ప్రాంత వాసుల్లో ఆశలు రేకెత్తుతున్నాయి.

## ప్రణాళికాబద్ధంగా మున్సిపాలిటీల

# బడ్జెట్ రూపకల్పన

(మొదటిపేజీ తరువాయి..)

వేతనాలు, కరెంట్ చార్జీలు, సిసి చార్జీలు, రుణాల చెల్లింపులకు ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. మున్సిపాలిటీల్లో విలీన గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డు నిర్మాణం చేయాలన్నారు. మున్సిపాలిటీలు ప్రభుత్వం అందించే గ్రాంట్ తో పాటు, తమ రెవెన్యూ పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ వంద శాతం వసూలుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేసవిలో త్రాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని, త్రాగునీటి సంబంధ పనులు ఉంటే, వెంటనే



పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎల్ఆర్ఎస్ మీద దృష్టి పెట్టాలన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, సత్తుపల్లి, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు సుజాత, రమాదేవి, కరుణాకర్ రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, జెఏవో లు శివలింగం, ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన గ్రంధాలయ

# పాత బ్లాకు



కెరటం న్యూస్, ఖమ్మం-జనవరి 12:

జిల్లా గ్రంధాలయంలోని పాత బ్లాకు శుక్రవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కూలిపోయినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రంథాలయ భవనంలోని ఒక బ్లాకు కూలిన సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఇట్టి విషయమై వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన అన్నారు. నష్టం ఎలా, ఎంతమేర జరిగింది ఇంజనీర్లతో అంచనా వేస్తామని, కాబట్టి ఇట్టి ప్రక్రియ జరుగు వారం రోజులపాటు గ్రంధాలయ ప్రాంగణానికి పాఠకులు, వారి భద్రత దృష్ట్యా ఎవరూ రావద్దని కలెక్టర్ తెలిపారు. ఈ వారం రోజుల పాటు పాఠకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన అన్నారు. కూలిపోయిన బ్లాక్, దానికి ప్రక్కనే ఉన్న పాత భవనం అంతా కూల్చివేసి, నూతన నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణానికి అంచనాలు రూపొందించి, పిల్లలకు మంచి భవన నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. సంఘటన సమయంలో గ్రంధాలయంలో గత సంవత్సరం రూ. 25 లక్షలతో నిర్మించుకున్న నూతన రీడింగ్ బ్లాకు లో సుమారు 150 మంది పాఠకులు ఉన్నారని, కూలిన పాత బ్లాకు వాడకంలో లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని కలెక్టర్ అన్నారు. పాత భవనం కూలిన దృష్ట్యా, క్రొత్త బ్లాకుపై ప్రభావం గురించి ఇంజనీర్లతో తనిఖీ చేయిస్తామన్నారు. ప్రజలు, కవరేజీ కోసం పాత్రికేయులు కూలిన భవనం దగ్గరకు వెళ్లి, ప్రమాదం తెచ్చుకోకూడదని ఆయన అన్నారు. చుట్టూ బ్యారికెట్లు ఏర్పాటుచేసి, రక్షణా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో పాత భవనం కూల్చివేత, వ్యర్థాల తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గ్రంధాలయ కార్యదర్శి మంజువాణి, ఇఇలు కృష్ణలాల్, నాగశేషు, ఉమామహేశ్వర రావు, టౌన్ ఏసీపీ హరికృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ప్రియాంక ఆలకు ఎంపీఓల సంఘం శుభాకాంక్షలు

కొత్తగూడెం, కెరటం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ ప్రియాంక ఆలని, జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మి రమాకాంత్, డివిజినల్ పంచాయతీ అధికారి కొత్తగూడెం రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు, ప్రజాపాలన గ్రామసభల దిగ్విజయం, దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ సంపూర్ణంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భా న్ని పురస్కరించుకొని కలెక్టర్ మాట్లాడుతూ అందరూ మండల పంచాయతీ అధికారులు, కార్యదర్శులు ఇదే స్పూర్తితో ఉత్సాహంతో ఇంకా బాగా పనిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ముందుకు తీసుకువెళ్లి ఈసారి దేశవ్యాప్తంగా జరగబోవు అవార్డుల కార్యక్రమంలో ఎక్కువ అవార్డులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తీసుకొచ్చి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని అందరూ మండల పంచాయతీ అధికారులకు తెలియజేసినారు. కార్యక్రమంలో లక్కినేని లక్ష్మి రమాకాంత్ డిపిఓ ,రాజీ కుమార్ డిఎల్పిఓ, ఎంపీఓల సఘం అధ్యక్షులు మన్నే శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జి.జె.ఎల్ గాంధీ సంఘ భాధ్యలు రామక్రిష్ణ, పి.వెంకటేశ్వర రావు గారు, సత్యానారాయణ, సునీల్ కుమార్, నారాయణ భూక్యా శ్రీను, గాంధీ, ఖాన్ పాల్గొన్నారు.



# సంబురంగా శ్రీ ప్రతిభ కాలేజీ ఫెస్ట్

- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉరిమే ఉత్సాహంతో సందడి చేసిన విద్యార్థులు..
- ఉన్నత లక్ష్యంతో చదువుల్లో రాణించాలి
- రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం
- దేశభవిషత్తు నిర్మితమయ్యే తరగతి గదిలోనే...
- కాలేజీ ఫెస్ట్ లో ముఖ్య అతిధులు
- శ్రీ ప్రతిభా కళాశాల సాధిస్తున్న ఫలితాలకు ప్రశంసల జల్లు





**కొత్తగూడెం, కెరటం న్యూస్**

కొత్తగూడెం పట్టణంలోని శ్రీ ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ఫెస్ట్ సెలబ్రేషన్స్ గురువారం కళాశాల కరస్పాండెంట్ నందిరాజు రామకృష్ణారాజు ఆధ్వర్యంలో అంబరాన్ని తాకేలా సందడిగా జరిగాయి. ఉరిమే ఉత్సాహంతో విద్యార్థులు చేసిన డ్యాన్స్ ప్రోగ్రామ్స్ ఆహుతులను ఎంతగానో ఆలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా షీ టీం ఎస్ఐలు రమాదేవి, శ్రీనివాసరావు, వన్ టౌన్ ఎస్ ఐ విజయ, వార్డ్ కౌన్సిలర్ లక్ష్మణ్ హాజరయ్యారు. వీరికి కళాశాల విద్యార్థులు పూలు చల్లుతూ.. ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథులందరూ సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఉన్నత లక్ష్యంతో చదువుల్లో రాణించాలని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీ యమని, దేశభవిషత్తు నిర్మితమయ్యే తరగతి గదిలోనేనని అన్నారు. కష్టపడి కాకుండా చదువు ఇష్టపడి చదవాలని, మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఒకేషనల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శ్రీ ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఉన్నత చదువులు చదువుకొని దేశ ఖ్యాతిని నిలపాలని తెలిపారు. ప్రతి సంవత్సరం వినూత్న కార్యక్రమాలకు విద్యార్థుల్లో చైతన్యని నింపుతూ నూతన ఉత్సాహంతో ముందుకు సాగేలా అడుగులు వేస్తున్న కళాశాల కరస్పాండెంట్ నందిరాజు రామకృష్ణరాజును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్.ఐ రమాదేవి, శ్రీనివాసరావు, వన్ టౌన్ ఎస్ఐ విజయ, వార్డు కౌన్సిలర్ లక్ష్మణ్, కళాశాల కరస్పాండెంట్ ఎన్. రామకృష్ణ రాజు, తంబిరాజు, కళాశాల ప్రిన్సిపాల్ రవి కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు మిరప తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్**

రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండవ రోజు శాస్త్రవేత్తల బృందం, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమీటి యార్డును సందర్శించింది. ఈ కార్యాక్రమములో గౌరవ వ్యవసాయ మంతి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు పర్యటించి, మిరప నాణ్యత, జండా పాట, కోనుగోలు తదితర వివరాలు సేకరించి, కొనుగొళ్ళు సమయంలో ఉద్యాన అధికారి పర్యవే క్షించడం జరుగుతుందని, తద్వారా రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండ చేస్తారని, రైతు లకు ఎటువంటి నష్టం జరిగినట్లైతే వెంటనే ఉద్యాన అధికారిని సంప్రదించాలని తెలిపినారు. హైదరాబాద్ నుండి ఒక ఉద్యాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారుల బృందం జిల్లాల లోని ముదిగొండ మండలంలోని యడవల్లి గ్రామాన్ని తరువాత ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో తదుపరి కూసుమంచి మండలంలోని గోపాలరావుపుట, కూసుమంచి గ్రామాలలో విస్తృతంగా పర్యటించి, రైతుల మిర్చి పంటల పరిశీలించి, ఏ చీడ పీడలు ఆశించాయి, ఎందుకు వాటి ఉధృతి ఉన్నది. వారు వాడిన పురుగు మందుల వివరాలు నమోదు చేసుకొని, రైతులు ఇటువంటి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియ జేశా రు. మిర్చిలో గుర్తించిన సమస్యకు అనుగుణంగా యాజమాన్య పద్ధతులు చేపట్టాలని, అధికంగా నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలి. విచక్షణ రహితంగా పురుగు మందుల వాడకం, పురుగు మందుల పిచికారిలో కనీసం 10 రోజుల వ్యవధి పాటించాలి. పురుగుల యాజమాన్యంలో తీసుకొనవలసిన జాగ్రత్తలను రైతులకు తెలియజేశారు. ఈ బృందం పర్యటనలో ఉద్యాన యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ టి.సురేష్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవి ఎశైలజ, రాష్ట్ర ఉద్యాన శాఖ డిప్యూటి డైరక్టర్ వేణుగోపాల్, వ్యవసాయశాఖ డిప్యూటి డైరక్టర్ యన్.మోహన్ రెడ్డి, ఖమ్మం వ్యవసాయ అధికారి విజయ నిర్మల, ఖమ్మం ఉద్యాన శాఖ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీ బి.వి.రమణ, మార్కెటింగ్ జాయింట్ డైరక్టర్ వి.శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి అబ్దుల్ అలీం,



సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, మార్కెటింగ్ అధికారులు, ఎ.ఇ.ఓ.లు పాల్గొన్నారు.

## నిరీక్షణను అభినందించిన జిల్లా క్రీడాధికారి సినీల్ రెడ్డి

**ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్:**

టేబుల్ టెన్నిస్ జాతీయ స్థాయి స్కూల్స్ గేమ్స్ ఎంపికైన ఎం నిరీక్షణని అభినందించిన జిల్లా క్రీడాధికారి సునీల్ రెడ్డి ఈ సందర్భంగా ఈనెల 15వ తారీకు నుండి 19 వతేదీవరకు మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌లో జరిగే అండర్ 19 బాలికల స్కూల్ గేమ్స్ కు ఎంపికైన నిరీక్షణని ఖమ్మం జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి అభినందించారు. ఖమ్మం జిల్లాలో టేబుల్ టెన్నిస్ చక్కటి అభివృద్ధి చెందుతూ ఉందని దానికి కోచ్ మూర్తి కృషి కారణమని సునీల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘ గౌరవఅధ్యక్షులు బాలసాని విజయ్ జిల్లా టేబుల్ టెన్నిస్ కార్యదర్శి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మట్టి తవ్వకాలపై విచారణ



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం హెడ్ క్వార్టర్ లో రఘునాథపాలెం, చింతగుర్తి, శివాయిగూడెం రెవిన్యూ లోనే పీర్లగుట్ట, డేగలేను గుట్టల అక్రమ తవ్వకాల గురించి హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి మైనింగ్ శాఖ అధికారులు వచ్చి ఈ మూడు గ్రామపంచాయతీ రెవిన్యూ లోనే లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని ఎంత అక్రమంగా తవ్వారు అని డ్రోన్ సర్వే నిర్వహించడం జరిగింది . హైదరాబాద్ మైనింగ్ శాఖ సబార్డినేట్ రామలింగయ్య, శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం మైనింగ్ ఆర్ ఐ రాజారెడ్డి, మైనింగ్ సర్వేయర్ వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందా బుచ్చిబాబు ఈ సర్వేలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకులు అల్లే సాయి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సారధినగర్ మరియు గణేష్ నగర్ దానవాయిగూడెం 48వ డివిజన్ సెంటర్లో అల్లే సాయి కాంగ్రెస్ యువ నాయకులు ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ప్రాంతాలలోనివనితామణులు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలోపాల్గొన్నారు .ముఖ్యఅతిథిగా తుమ్మల యుగంధర్. దయాకర్ రెడ్డి.కమర్తపు మురళి. దొబ్బల సౌజన్య. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జావిద్. బాణాల లక్ష్మయ్య. విచ్చేసి పోటీలను ప్రారంభించారు . అనంతరం ముగ్గులు వేసిన వనితలకు అందరికీ పార్టిసిపేషన్ గిఫ్ట్ ఇచ్చి.మొదటి పిల్లి రజిని.ద్వితీయ మానస.తృతీయ యామిని. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న 195 మహి ళలందరికీ ప్రత్యేక బహుమతులను అందజేసి వనితలను ఉత్సాహపరిచారు . ఈ కార్యక్రమంలో తదితర బొజ్జల సత్యనారాయణ. సింగం అంజయ్య. కంకిపాటి శ్రీని వాసరావు. జహీర్. శంసుద్దీన్ . హుస్సేన్. రఫీ. యూసుబ్ .ప్రతాపని సాయి.ప్రసాద్. వెంకటేష్. వార శివ.శాసనాల వేణు .శాసనాల అరుణ్. తోకల ప్రభాకర్. లక్ష్మీనారా యణ బాలాజీ. హరీష్. శంకర్. రాజు. నరేష్.క్రాంతి.వాసు.సారంగపాణి.బుడిగంవెంకన్న.వెంకటప్పయ్య.వీరస్వామి.సీతయ్య. బల్లేపల్లి నాగేశ్వరరావు. రామకృష్ణ. అసిఫ్ .బాబు.పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి మాజీ మంత్రి సంభాని పరామర్శ

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామసహాయం సునీతమ్మ ఇటీవల కన్నుమూశారు వారి నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుమారుడు కాంగ్రెస్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ వారి కుటుంబంతో 40 ఏళ్లతో ఉన్న అనుబంధన్నీ గుర్తు చేసుకున్నారు వారి వెంట జలగం సంపత్ రావు ఉన్నారు.

# సుధాకర్‌కు ఎంపీ రవిచంద్రతో పాటు పలువురి శ్రద్ధాంజలి

## స్వర్గీయ శెట్టి సుధాకర్ రావుకు ఎంపీ రవిచంద్రతో పాటు పలువురి శ్రద్ధాంజలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు శెట్టి రంగా రావు సోదరుడు సుధాకర్ రావు చిత్రపటానికి ఎంపీ రవిచంద్రతో పాటు పలువురు పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు శెట్టి రంగారావు రెండో అన్న సుధాకర్ రావు అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.ఆయన దశదిన కర్మకాండ ఖమ్మంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగింది.ఈ కార్యానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్, మానుకొండ రాధాకిశోర్,సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా శాఖ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు,సంఘం ప్రముఖులు పొదిల రవికుమార్, కొత్త సీతారాములు, తాళ్లూరి హన్మంతరావు, కల్లూరి సోమనాథం,పగడాల మంజుల,తోట సుజలారాణి,మదూరి పూర్ణలు హాజరై సుధాకర్ రావుకు శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే,ఆయన చిత్రపటానికి ప్రముఖులు వాసుదేవుల వెంకట నర్సయ్య, తోట రామారావు, మాటేటి రవి,సంపటం నర్సింహారావు,రోకటి సురేష్, పుచ్చకాయల వీరభద్రం, వల్లాల ప్రసాదరావు,ఆది కోటేశ్వరరావు, ఉండీల గంగాధర్, సముద్రాల శ్రీను,గోపగాని భాస్కర్,ఓబిలిశెట్టి సుందర్ రాజు,వయ్య



సుధాకర్,బాదే గ్లోరి తదితరులు పూలుజల్లి నివాళులర్పించారు. రంగారావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించారు. సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుటకై పట్టభద్రులు

# ఓటర్‌గా నమోదు చేసుకోండి



- తాహసిల్దార్ పిల్లి రాంప్రసాద్

**తిరుమలాయపాలెం, జనవరి 12, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో శాసనమండలి లో ఖాళీ అయిన స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయటంతో పట్టభద్రుల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పట్టభద్రుల ఓట్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. తాహసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తాహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ 2023 నవంబర్ ఒకటో తారీకు వరకు మూడు సంవత్సరాలు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు ఎన్నికలకు అర్హులని ఆయన అన్నారు. ఫిబ్రవరి 6 వరకు ఫాం 18 ద్వారా ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టుకోవాలని లేనియెడల వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని వివరించారు. దీనిని ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మేక నరసింహారావు సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వీరయ్య లహరి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మామిల్లగూడెం రామాలయం సెంటర్లో మామిల్లగూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సుహాస్ జువెలరీస్ వైరా రోడ్డు ఖమ్మం వారి సౌజన్యంతో రంగవల్లుల పోటీలు ఘనంగా నిర్వహించారు . మామిళ్లగూడెం బ్రాండ్ పురం ప్రాంతాలలోని వనితామణులు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు . ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు . అనంతరం ముగ్గులు వేసిన వనితలకు అందరికీ పార్టిసిపేషన్ గిఫ్ట్ ఇచ్చి మొదటి ద్వితీయ తృతీయ బహుమతి లే కాకుండా ప్రత్యేక బహుమతులుగా 10 బహుమతులను అందజేసి వనితలను ఉత్సాహపరిచారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మెడికల్ కమిటీ చైర్మన్ కడవెండి శ్రీనివాస్ , జిల్లా వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ గోళ్ల రాధాకృష్ణమూర్తి , మాశెట్టి వరప్రసాద్ , డివిజన్ కార్పొరేటర్ లు దుద్దుకూరి ఉష వెంకటేశ్వరరావు , శరత్ , మంకాల మల్లేశ్వర్ , కూర శ్రీనివాస్ , ఊటూరి లక్ష్మీ నరసింహారావు , పుల్లారావు , కుమ్మరికుంట శ్రీనివాసరావు , తేలుకుంట్ల ధనంజయరావు , క్లబ్బుల కార్యవర్గాలు దాచేపల్లి రామకృష్ణారావు , గోళ్ల నాగమణి , మోటమర్రి రజిని , వేముల శ్రీనివాసరావు , కూడా బేబీ రాణి , దాచేపల్లి సునీత , తుమ్మలపల్లి రవీందర్ , ఊటూరు పద్మ , బుద్ధ శ్రీదేవి , ఊట్కూర్ రవికాంత్ , ప్రచారంగారావు , గుండా కోటేశ్వరరావు తదితర క్లబ్ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేటు స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సుందరయ్య భవనంలో ఆ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి సెలవలో ప్రభుత్వ నిబంధనలను పాటించని కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్లను తక్షణమే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ అలాగే ప్రైవేటు స్కూలు ప్రభుత్వాన్ని నిబంధనలను ధిక్కరించి స్కూల్లను నడుపుతున్నారని, విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఈ ఒత్తిడికి గురైన విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. తక్షణమే ఇలాంటి కార్పొరేట్ ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకోమని, ఇలాంటి స్కూళ్లపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ప్రతి స్కూల్ ముందు ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరిం చారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తరుణ్, రాజు, మహేష్, సాయి రాజేష్ ,కార్తీక్ సునీల్ పాల్గొన్నారు.